RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | శనివారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 111 | మార్చి 22, 2025 | వెల : రూ.3-00

www.vedhanews.in

**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యల పరిష్కారమే మా ఎజెండా..ఇంత కాలం మేము ప్రచురించిన కథనాలే అందుకు ఉదాహరణ.. నిజమైన, నిఖార్సైన జర్నలిజానికి వేదికగా నిలుస్తున్న 'వేద న్యూస్' తెలుగు దినపత్రికలో నిజాలు రాసి నిఖార్సైన జర్నలిస్టుగా రాణించాలనుకునే వారికి ఇదే మా ఆహ్వానం..

9701923260, 9701920379

- కాకతీయ మెడికల్ కాలేజీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో బోలెడు సమస్యలు
- పట్టించుకునే నాథుడు కరువు.. రోగుల అవస్థలు వర్ణనాతీతం
- లిఫ్టులు పని చేయక మెట్ల మార్గంలో పేషెంట్లు, ఉద్యోగుల ఆపసోపాలు
- ఆస్పత్రిలో, ఐసీయూలో ఏసీలు పని చేయని వైనం.. అలంకార ప్రాయంగా మరుగుదొడ్లు
- కాలం చెల్లిన ఫైర్ సేఫ్టీ డివైజెస్..! హాస్పిటల్‌లో సమస్యల తిష్ట
- సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవాలని పేషెంట్స్ రిక్వెస్టు




# సమస్యలకు కేరాఫ్ కేఎంసీ!

**వేద న్యూస్, ఫోకస్ టీమ్:**

వరంగల్ నగరంలోని కాకతీయ మెడికల్ కాలేజీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని పట్టించుకునే నాథుడే లేకపోవడంతో సమస్యలకు కేరాఫ్‌గా మారిందని రోగులు ఆరోపిస్తున్నారు. కేఎంసీలో వైద్యం కోసం వచ్చే పేషెంట్స్ అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయి. 'వేద న్యూస్' తెలుగు దినపత్రిక ఫోకస్ టీమ్ క్షేత్రస్థాయి పరిశీలనలో రోగులు తమ బాధలు చెబుతూ.. ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్పత్రి గ్రౌండ్ రిపోర్ట్‌ను 'వేద న్యూస్' అనలైజ్ చేయగా, సమస్యలు ఆస్పత్రిలో తిష్ట వేసిన్నట్టుగా ఉన్నాయని, కనీసంగా మౌలిక వసతులను పట్టించుకునే వారు కరువయ్యారని పేషెంట్స్ వెల్లడించారు. హాస్పిటల్ తీరు చూస్తే .. 'నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు' అన్నట్టుగానే ఉందని వివరిస్తున్నారు. సర్కారు వైద్యంపైన సామాన్యుడికి ఉన్న నమ్మకం పటాపంచలు అయ్యే విధంగా ఆస్పత్రి వాతావరణం నెలకొందని వాపోతున్నారు.

### వైద్యం కోసం వస్తే రోగులకు చుక్కలే..

కేఎంసీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి వైద్యానికి వచ్చే రోగులు చుక్కలు చూడాల్సిందేనని ఓ రోగి పేర్కొన్నారు. శుక్రవారం డయాలసిస్ కోసం ఒక వృద్ధ వికలాంగుడు కేఎంసీ ఆస్పత్రికి వచ్చారు. ఐదో అంతస్తులో ఉన్న డయాలసిస్ సెంటర్‌కు ఆయన వెళ్లాలి. అందుకు ఆస్పత్రిలోని లిఫ్ట్ వర్క్ చేయకపోవడంతో.. మూడు అంతస్తులు నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. తన కాలు పనిచేయక.. లిఫ్ట్ సైతం పనిచేయకపోవడంతో అవస్థలు పడుతూ ఐదు ఫ్లోర్లు మెట్ల మార్గంలో చేరుకున్నాడు. అనారోగ్యంతో ఆస్పత్రికి వస్తే పూర్తి స్థాయిలో మంచానికి పరిమితమయ్యే పరిస్థితులు నెలకొనేలా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. లిఫ్ట్ లేకపోవడంతో కేఎంసీ ఉద్యోగులు సైతం ఇబ్బందులు పడుతున్నారు. విధులకు హాజరయ్యే క్రమంలో మెట్ల మార్గంలో నడిచి ఆయాసంతో అలిసిపోతున్నారు. అసలే ఎండాకాలం.. ఆపై ఉక్కపోత, నడినెత్తున సూర్యుడు తాండవం చేస్తున్న

మిగతా 4వ పేజీలో..



ఏసీ వర్క్ చేయకపోవడంతో.. టవల్ ఊపుతూ బాలుడికి వేడి నుంచి ఉపశమనం కలిగిస్తున్న ఓ తల్లి



ఏసీ పని చేయకపోవడంతో ఐసీయూలో బాలుడికి టేబుల్ ఫ్యాన్ ఏర్పాటు చేసుకున్న దృశ్యం



డయాలసిస్ కోసం ఐదు అంతస్తులు మెట్లు ఎక్కుతున్న వృద్ధ వికలాంగుడు



తప్పుడు పోస్టులు పెట్టే వారిపై

# ప్రత్యేక నిఘా

- కుల,మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు
- జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి :**

రానున్న ఉగాది,రంజాన్ పండుగ సందర్భంగా కుల,మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెట్టే వారిపై నిరంతరం సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ ద్వారా పర్యవేక్షిస్తున్నమని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎవరైన సామాజిక మాధ్యమాల్లో వాట్స్ అప్,ఫేస్బుక్,ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, యూట్యూబ్,మొదలగు వాటిని వేదికగా చేసుకుని ఇతర కులాల పట్ల మతాల పట్ల,వ్యక్తుల పట్ల అనుచిత వ్యాఖ్యలు, విద్వేష పూరితమైన పోస్ట్ లు,ద్వేష పూరిత ప్రసంగాలు, రెచ్చ గొట్టే విధంగా పోస్ట్ లు, అసత్య ప్రచారాలు చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే రీతిలో తప్పుడు పోస్టులు పెడితే తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

సోషల్ మీడియాలో వచ్చే పుకార్లు, ప్రజలు ఎవ్వరు నమ్మవద్దని సూచించారు. సామాజిక మాధ్యమాలను వేదికగా చేసుకోని తప్పుడు, విద్వేషకర పోస్టులు చేసిన, షేర్ చేసినా వారి సమాచారాన్ని సంబంధిత పోలీస్ స్టేషన్‌కి తెలియజేయాలన్నారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.

# మీడియా పాలసీని ప్రకటించాలి

- పురుషోత్తం నారగౌని

**వేద న్యూస్, మంచిర్యాల:**

ప్రభుత్వం ఎప్పటికప్పుడు తాత్కాలికమైన నిర్ణయాలు తీసుకోకుండా జర్నలిస్టుల సంబంధిత అవసరాలను పరిగణలోకి తీసుకొని ఒక సమగ్రమైన మీడియా పాలసీని రూపొందించి దేశానికే ఆదర్శంగా నిలవాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని అన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ మంచిర్యాల జిల్లా కమిటీ ఎన్నిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ అధ్యకతన శుక్రవారం రోజున జిల్లా కేంద్రంలో జరిగినది.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్రావిర్భావం కోసం అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం రావడంలో కీలక పాత్ర పోషించిన పత్రికలు మరియు ఛానల్ సమస్యల పై ప్రభుత్వం వెంటనే స్పందించి గత ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఎంపానెల్మెంట్ వెంటనే చేపట్టి




రుణభారంతో బ్రతుకులీడుస్తున్న పాత్రికేయులను ఆదుకోవాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని అన్నారు. ఈ సందర్భంగా టి.ఎస్.జె.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ మాట్లాడు తూ ఇప్పుడు ఉన్న యూనియన్లు జర్నలిస్టుల సంక్షేమం కోసం కాకుండా తమ వ్యక్తిగత ప్రయోజనాలకే పరిమితమయ్యాని అలా కాకుండా తాము ఒక ప్రత్యామ్నాయ జర్నలిస్టు ఉద్యమ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని అన్నారు. మంచిర్యాల జిల్లా కమిటీ జిల్లా అధ్యక్షుడిగా యు.రాజు పటేల్, ప్రధాన కార్యదర్శిగా కె.అరుణ్ కుమార్, కోశాధికారిగా ఎం.మనోజ్, ఉపాధ్యక్షులుగా బి.రాజశేఖర్, ఆర్.అరుణ్ కుమార్, కే. సారయ్య, బి. శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా టి.శ్రీనివాస్, ఎం.వినోద్, ఏ.సత్యనారాయణ ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా రాము, సూర్యనారాయణ, వెంకటేష్, లక్ష్మణ్, ఈసీ మెంబర్లుగా బి. వెంకటేష్, బి. రవీందర్, రాజేశ్వరరావు, షంషీద్, సతీష్‌లు ఎన్నికయ్యారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అవునూరి సంపత్, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కె .సురేష్ పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరు రక్తదానం చేయాలి

**వేద న్యూస్, వరంగల్ జిల్లా:**

బ్రిటిష్ పాలన నుంచి దేశాన్ని రక్షించేందుకు ఎన్నో త్యాగాలు చేసిన మహానుభావులను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని దేశ సమైక్యత సంస్కృతిక సాంప్రదాయాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని నిఫా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కే.యాదవ రాజు అన్నారు. స్వతంత్ర సమరయోధులు షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి పురస్కరించుకొని సంవేదన -2లో



భాగంగా నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్ట్స్ ఆక్టివిటీస్ (నిఫా), యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఎంజీఎంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ ఎంజీఎం సూపరింటెండెంట్ కిషోర్, నిఫా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కే.యాదవ రాజు, సామాజిక వేత్త టీ.వి అశోక్ కుమార్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించడం కోసం 1,50,000 యూనిట్ల బ్లడ్‌ను కలెక్ట్ చేయడం జరుగుతుందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో 20 దేశాలలో, భారత్‌లోని 28 రాష్ట్రాలు, 6 కేంద్రపాలిత ప్రాంతాలు, 800 జిల్లాలలో, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో ఈ రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా 105 మంది రక్తదానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో

మిగతా 2వ పేజీలో..



'హుడ్కిలి' తొలి జేఎల్

# 'సుధాకర్'

- జూనియర్ లెక్చరర్‌గా రెబ్బెన ప్రభుత్వ జూనియర్ కాలేజీలో జాయిన్
- మట్టిలో మాణిక్యమే కాదు.. ఆరె జాతి రత్నం కూడా..
- 4 కొలువులు సాధించి యువతకు ఆదర్శంగా నిలిచిన కిర్మరే సుధాకర్
- టీజీటీ, పీజీటీతో పాటు ఎస్ఏ జాబ్స్.. అనంతరం జేఎల్ కొలువు

**వేద న్యూస్, ఆసిఫాబాద్:**

పట్టుదల, అకుంఠిత దీక్ష, ఆత్మవిశ్వాసం ఉంటే చాలు.. అనుకున్న లక్ష్యాన్ని ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా సాధించొచ్చని నిరూపించారు ఓ యువకుడు. మారుమూల పల్లెలోని వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చి పోటీ ప్రపంచంలో తన కాళ్లపై తాను నిలబడి రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించి.. స్ఫూర్తి ప్రదాతగా నిలిచి.. ఆ ఊరి నుంచి

మిగతా 4వ పేజీలో..

# మలుపులు తిరుగుతున్న రన్యా రావు కేసు



బెంగళూరు : బెంగళూరు గోల్డ్ స్మగ్లింగ్ కేసులో నటి రన్యా రావుకు కష్టాలు రెట్టింపయ్యాయి.రన్యారావు.. అమ్మాయి బాగుందని..ముచ్చటపడేరు. ఖతర్నాక్ లేడీ. అమ్మాయి హీరోయిన్ కదాఅని జాలిపడేరు.. .పక్కా ఫోర్ట్వంటీ. ఇప్పుడీ బంగారు తల్లి పేరు దేశం మొత్తం మార్మోగుతోంది. గోల్డ్ స్మగ్లింగ్ స్కూల్‌లో కొత్త పాఠాలు నేర్చుకుని.. కిలోల లెక్కన బంగారాన్ని చాలా పకడ్బందీగా.. పద్దతిగా తరలిస్తూ కోట్లు వెనకేసుకుని కూర్చుంది. దొంగ బంగారాన్ని దొర వేషంలో దొంగచాటుగా చేరవేయడంలో ఎన్ని డిగ్రీ పట్టాలు తీసుకుందో కానీ.. కాళ్ల పట్టీల దగ్గర నుంచి నుదుటి పాపటి దాకా పసిడిని ఒడిసి పట్టిదంంటే తస్సాదియ్యా మానవుడి కంటికి కనిపించదు. ఏఐ టెక్నాలజీ కెమెరాకు చిక్కదు. రన్యా రావు బెయిల్ పిటిషన్‌పై విచారణను బెంగళూరు కోర్టు వాయిదా వేసింది. రన్యా రావుతో పెళ్లి విషయంపై ఆమె భర్త జతిన్ హుక్కేరి కోర్టుకు సంచలన విషయాలు వెల్లడించారు. రన్యతో తనకు గత నవంబరులో పెళ్లి జరిగిందని , కాని డిసెంబర్ నుంచే తాము విడిగా ఉంటున్నామని కోర్టుకు తెలిపారు. కాకపోతే తాము అధికారికంగా విడిపోలేదని, కొన్ని కారణాల వల్ల వేరుగా ఉంటున్నామని చెప్పారు.బంగారం స్మగ్లింగ్ కేసులో మరిన్ని సంచలన విషయాలు వెలుగు లోకి వచ్చాయి. బెంగళూరు మాత్రమే కాకుండా గోవా , ముంబై నుంచి కూడా రన్యా రావు దుబాయ్‌కు వెళ్లినట్టు ఆఖీఎ అధికారులు వెల్లడించారు. హవాలా మార్గంలో డబ్బులతో బంగారం స్మగ్లింగ్ జరుగుతోందని అనుమానాలు వ్యక్తం చేశారు. 45 సార్లు దుబాయ్‌కు ఉదయం వెళ్లిన రన్యా సాయంత్రానికి తిరిగి వచ్చినట్టు తెలిపారు.గోల్డ్ స్మగ్లింగ్ కేసులో రన్యా రావు భర్త జతిన్‌పై ఈనెల 24వ తేదీ వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని కర్నాటక హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. అయితే జతిన్‌కు వ్యతిరేంగా పిటిషన్ వేస్తామని ఆఖీఎ అధికారులు వెల్లడించారు. గత నవంబర్‌లో బెంగళూరులోని హోటల్ తాజ్ వెస్ట్ ఎండ్‌లో రన్య- జతిన్ వివాహం జరిగింది. . ఈ సింగారమ్మ గోల్డ్ దెబ్బకు ఇప్పుడు కర్నాటక రాజకీయ కూసాలు కదిలిపోతున్నాయి. అసలే కన్నడ పాలిటిక్స్ ఎంత ఇంపుగా ఉంటాయో అందరికి తెలుసు. ఎక్కడ ఏ దగుల్బాజీ దందా జరిగినా.. దానికి అక్కడి పాలిటిక్స్‌కు లింకయి సింకై.. రచ్చ రచ్చ చేస్తుంటాయి. ఇప్పుడదే జరుగుతోందక్కడ. పోనీ అక్కడ దాకా ఆగిందా అంటే.. ఐపీఎస్ ఆఫీసర్ల దాకా పాకింది. ప్రొటోకాల్ రగడ అంటుకుంది. పోనీ అంతటితో ఆగిందా అనుకుంటే..చివరకు మన టాలీవుడ్ కొంపకూ నిప్పు అంటుకుంది. తరుణ్ రాజ్ కొండూరు అట. పాపం ఈ పిలకాయ పరిచయం అనే సినిమాతో టాలీవుడ్ జనాలకు పరిచయం అయ్యాడు. తర్వాత పత్తాలేకుండా పోయాడు. చివరికి రన్యారావు పణ్యమా అని ఈ గోల్డ్ స్మగ్లింగ్ కేసులో తేలాడు.పసిడి దందాలో ఈ పిలకాయకీ ఘనమైన వాటానే ఇచ్చింది రన్యా మేడమ్. తురుణ్‌కు విరాట్ అని ఇంకో పేరు కూడా ఉంది. రన్యారావుతో 2019నుంచి తరుణ్‌రాజ్‌కు పరిచయం ఉన్నట్లు డీఆర్ఐ విచారణలో తేలింది. అప్పట్నుంచి క్రమ క్రమంగా రన్యారావుతో క్రమం తప్పకుండా సంబంధాలు కొనసాగిస్తూ, అవి కాస్తా అక్రమాలకు దారి తీసేంతగా వారి మధ్య బంధం బలపడిందట. అదెలాగో చెప్పే ముందు మనం రన్యారావు తన స్టేట్‌మెంట్‌లో ఎన్ని సుద్ధపూస కబుర్లు చెప్పిందో ఇక్కడ నోట్ చేయాల్సిన అవసరం ఉంది. నేను చాలా అమాయకురాలిని. ఫస్ట్ టైమ్ గోల్డ్ స్మగ్లింగ్ చేస్తున్నాను. గతంలో ఎన్నడూ ఇలాంటి దొంగపని చేయలేదు. యూట్యూబ్‌లో గోల్డ్ స్మగ్లింగ్ ఎలా చేయాలో నేర్చుకున్నాను. దాని ప్రకారమే బంగారం తరలించే పనికి ఒప్పుకున్నాను. అంతే తప్ప నాకెలాంటి పాపం తెలియదు. నేను చాలా మంచిదాన్ని అంటూ ఓ స్టేట్‌మెంట్ పోలీసులకు ఇచ్చింది. ఇంకో స్టేట్‌మెంట్‌లో ఎవడో తనను బ్లాక్‌మెయిల్ చేశాడని, బంగారం తరలిచ్చేలా తనపై ఒత్తిడి చేశాడని, అందుకే తానిలా చేయాల్సి వచ్చిందని చెప్పుకొచ్చింది.రావుపై బీజేపీ ఎమ్మెల్యే బసన్నగౌడ పాటిల్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆమె తన శరీరంలోని అన్ని భాగాల్లో బంగారాన్ని దాచి స్మగ్లింగ్ చేసిందన్నారు. "మంత్రులకు ఈ కేసుతో సంబంధం ఉంది. సెక్యూరిటీని దుర్వినియోగం చేశారు. శరీరం లోని అన్ని భాగాల్లో బంగారాన్ని దాచారు. కేంద్రం ఎవరిని కాపాడే ప్రయత్నం చేయలేదు. కస్టమ్స్ అధికారుల ప్రమేయం ఉంటే కచ్చితంగా వాళ్లపై కూడా చర్యలు ఉంటాయి" బసన్నగౌడ పాటిల్ వ్యాఖ్యానించారు.

# కెనడా సర్కార్‌లో ఇద్దరు ఇండియన్స్

న్యూఢిల్లీ : అందమైన, ధనిక దేశం కెనడా. ఈ దేశానికి భారతీయులు విద్య, ఉద్యోగాల కోసం వెళ్తున్నారు. ఇక కెనడా జనాభాలో 6 శాతం సిక్కులు ఉన్నారు. ఆ దేశ ఎన్నికల్లో వీరి పాత్ర చాలా కీలకం. అయితే రెండేళ్ల క్రితం వరకు భారత్?కెనడా మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి. పెట్టుబడులు, దౌత్యపరమైన సంబంధాలు బలంగా ఉండేవి. అయితే ఆ దేవంలో నిజ్జర్ అనే వేర్పాటువాది హత్యకు గురయ్యాడు. దీనికి భారతీ దౌత్య వేత్తలే కారణమని అప్పటి ప్రధాని జస్టిన్ ట్రూడో ఆరోపించారు. విచారణ జరిపేందుకు సిద్ధమయ్యారు. దీంతో అప్రమత్తమైన భారత్.. దౌత్యాధికారు లను వెనక్కి రప్పించింది. ఆ తర్వాత ట్రూడో కూడా విశ్వాసం కోల్పోయారు.దీంతో నూతన ప్రధానిని ఎన్నుకోవాల్సిన అవస రం ఏర్పడింది. మార్క్ కార్నీ నేతృత్వంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. కార్నీ కేబినెట్‌లో ఇద్దరు భారత సంతతి మహిళలు, అనితా ఆనంద్ మరియు కమల్ ఖేరా, మంత్రు లుగా చోటు దక్కించుకున్నారు. ఈ క్యాబినెట్ మార్చి 14న ఒట్టావాలోని రిడో హాల్‌లో గవర్నర్ జనరల్ మేరీ సైమన్ అధ్యక్షతన జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో అధికారి కంగా ప్రారంభమైందిఅనితా ఆనంద్ (58): ఆమె నావీన్యత, విజ్ఞానం మరియు పరిశ్రమల మంత్రిగా నియమితులయ్యారు. ఆమె 2019లో ఓక్‌విల్లె నుండి మొదటిసారి ఎంపీగా ఎన్నికై, గతంలో ట్రెజరీ బోర్డు అధ్యక్షురాలు, జాతీయ రక్షణ మంత్రి, మరియు పబ్లిక్ సర్వీసెస్ అండ్ ప్రొక్యూర్‌మెంట్ మంత్రిగా పనిచేశారు. నోవా స్కోటియాలో జన్మించిన ఆమె, టొరంటో విశ్వవిద్యాలయంలో చట్ట ఆచార్యురాలిగా పనిచేసిన న్యాయవాది మరియు పరిశోధకురాలు.కమల్ ఖేరా(36): ఆమె ఆరోగ్య మంత్రిగా నియమితులయ్యారు. ఢిల్లీలో జన్మించిన కమల్, చిన్నతనంలో కెనడాకు వలస వచ్చి, 2015లో బ్రాంప్టన్ వెస్ట్ నుండి ఎంపీగా ఎన్నికైంది. ఆమె కెనడా పార్లమెంట్‌లో ఎన్నికైన అతి పిన్న వయస్కురాలైన మహిళల్లో ఒకరు. రిజిస్టర్డ్ నర్సుగా పనిచేసిన ఆమె, కోవిడ్?19 మొదటి వేవ్ సమయంలో బ్రాంప్టన్‌లోని ఆరోగ్య సంస్థల్లో స్వచ్ఛందంగా సేవలందించారు. గతంలో ఆమె సీనియర్స్ మంత్రిగా, అంత ర్జాతీయ అభివృద్ధి, జాతీయ ఆదాయ శాఖలలో పార్లమెంటరీ సెక్రటరీగా పనిచేశారు.కార్నీ యొక్క క్యాబినెట్‌లో 13 మంది పురుషులు, 11 మంది మహిళలు ఉన్నారు, ఇది గత ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడో యొక్క 37 మంది సభ్యుల బృందం కంటే చిన్నది. 'మేము ఈ క్షణానికి సరిపడే చిన్న, దృష్టి కేంద్రీకరించిన, అనుభవజ్ఞులైన బృందాన్ని రూపొందించాము' అని కార్నీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఇద్దరు భారత సంతతి మంత్రులు గత ట్రూడో క్యాబినెట్ నుంచి తమ పదవులను కొనసాగిస్తున్నప్పటికీ, వేర్వేరు శాఖలకు మారారు.

# ప్రతీ ఒక్కరు రక్తదానం చేయాలి

మొదటి పేజీ తరువాయి

ఆర్ఎంఓ అంబి శ్రీనివాస్, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ ఆశాదేవి, బ్లడ్ బ్యాంక్ మోటివేటర్ మహేష్, వాగ్దేవి ఎన్ఎస్ఎస్ వాలంటరీస్, ఎస్ పిఎఫ్ ఎస్సై తిరుపతి రెడ్డి, ఏఎస్ఐ ఆదినారాయణ, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కు మార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, శీల మంతుల అమర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపా ధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పర పల్లి రాజ్ కుమార్, జాన్సన్, సంతోష్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, అనిల్, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, కుమారస్వామి, కృష్ణ, ప్రశాంత్, కిషోర్, రాజేష్, సాయి, సంపత్, సిబ్బంది, రక్తదాతలు పాల్గొన్నారు.

## భారీ వర్షం.. వడగళ్ల వాన

వేద న్యూస్, డెస్క్

తెలంగాణలోని పలు జిల్లాల్లో ఇవాళ (శుక్రవారం) ఉరు ములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులతో కూడిన వర్షం పడటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రోడ్లపై వర్షపు నీరు నిలిచిపోవడంతో ప్రజలు ఇక్కట్లు పడ్డారు. మధ్యాహ్నం వరకు ఉక్కపోతతో ప్రజలు ఇబ్బంది పడగా.. సాయంత్రం కురిసిన వర్షంతో ప్రజలు కాస్త ఉపశమనం పొందారు. అధిక ఉష్ణోగ్రతలు నమోదైన ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలోనే ఈ అకాల వర్షాలు కురిశాయి. ఉరు ములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది.

# ప్రజాస్వామ్య స్ఫూర్తి సంరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

**స్వాతంత్ర్య సమరయోధుల పోరాట ఫలితంగానే ప్రజాస్వామ్యం లభించింది - మహిళలకు ముందుగా ఓటు హక్కు కల్పించింది భారతదేశం**

**కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాలలో వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

ఖమ్మం : ప్రజాస్వామ్య స్ఫూర్తి సంరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం స్థానిక కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ప్రతిరూపమే పార్లమెంట్ వ్యవస్థ అన్నారు. ప్రస్తుతం మన దగ్గర ఉన్న ప్రజాస్వామ్య వ్యవస్థ దాదాపు 150 సంవత్సరాలకు పైగా చేసిన పోరాట ఫలితంగా వచ్చిందని, దాదాపు 5 నుంచి 6 కోట్ల మంది ప్రాణాలను అర్పించి స్వాతంత్ర్యం సాధించారని తెలిపారు.దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు నిస్వార్థంగా కృషి చేసిన భగత్ సింగ్, గాంధీ, నెహ్రూ వంటి స్వాతంత్ర్య సమరయోధులను ఎల్లప్పుడూ గుర్తుంచుకొని మనస్సులో పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రపంచంలో మహిళలకు ముందుగా ఓటు హక్కు కల్పించింది భారతదేశమేనని అన్నారు. జీవన విధానంలో యవ్వనం చాలా ముఖ్యమైనదని, గత జనరేషన్ కంటే ప్రస్తుత యువతకు జ్ఞానాన్ని పెంచుకునేందుకు మంచి అవకాశం లభించిందని అన్నారు. మనకు ఉన్న పరిజ్ఞానాన్ని మంచి మార్గాల్లో వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. మన దగ్గర ఉన్న చదువు, సంపదను ఉపయోగించి సమాజంలో మరో నలుగురికి సహాయం చేయాలని అన్నారు. మనం మాట్లాడే అంశాలను తప్పనిసరిగా పాటించాలని, వాస్తవాలను మాట్లాడటం నేర్చుకుంటేనే సమాజంలో మనకు విలువ ఉంటుందని అన్నారు. అమెరికా, ఇంగ్లాండ్ వంటి దేశాల్లో కూడా నేడు అధికంగా వివక్ష ఉంటుందని అన్నారు. అమెరికాలో నేటికి నల్ల జాతీయులకు హక్కులు లభించడం లేదని, మన భారతదేశంలో మాత్రమే అందరికీ సమాన హక్కులు ఉన్నాయని తెలిపారు.విభిన్నమైన సంస్కృతులు, భాషలు, ప్రాంతాలు, పరిస్థితులు ఉన్నప్పటికీ భారతదేశ భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ నేడు దృఢంగా ప్రపంచం ముందు నిలబడిందని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని సంరక్షించడంలో భాగంగా ప్రతి ఒక్కరూ ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల ఆలోచనలు, దేశం పట్ల వారి నిబద్ధత, వివిధ రంగాలలో వారు రూపొందించే పాలసీలను అర్థం చేసుకొని ఓటు వేయాలని కలెక్టర్ తెలిపారు. మహిళలకు భద్రత, మౌలిక వసతులు కల్పన, అభివృద్ధి చర్యలు వంటి అంశాలపై చర్చలు జరగాలని అన్నారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల అఫిడవిట్, క్రిమినల్ కేసులు, ఆస్తుల వివరాలను ఆన్ లైన్ లో పెట్టడం జరుగుతుందని, యువత వీటిని తప్పని సరిగా పరిశీలించి తమ నాయకున్ని ఎంపిక చేయాలని అన్నారు. దేశంలో మనం కోరుకున్న మార్పు సాధ్యం కావాలంటే మనం ముందడుగు వేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రాణాలు పణంగా పెట్టి ప్రజాస్వామ్యం తెచ్చుకున్నామని, ఇటువంటి దేశాన్ని కాపాడుతూ భవిష్యత్తు తరాలకు అందించాలని అన్నారు. మనం నమ్మిన సిద్ధాంతం ఇతరులతో చర్చించాలని అన్నారు. వాస్తవాలకు అనుగుణంగా అభిప్రాయాలలో మార్పు తెచ్చుకోవాలని అన్నారు. జీవితంలో మనం ఇతరుల కోసం ఏం చేస్తామనే దానిపై మనకు విలువ ఉంటుందని అన్నారు. ప్రపంచానికే మార్గదర్శకంగా ప్రజాస్వామ్య విలువలు కాపాడడంలో భారతదేశం ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి. రమణారావు, శ్రీ కవితా ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ కోట అప్పి రెడ్డి, జిల్లా ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ ఎన్. శ్రీనివాస్ రావు, ఎస్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కొత్తగూడెం ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. వనజ, ఎన్.వై.కె. కో ఆర్డినేటర్ భాను చందర్, జ్యూరీ మెంబర్ లు ఆర్. సీతారామారావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతాపం చూపిస్తున్న భార్య బాధితులు


కరీంనగర్ : ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో భార్య బాధితులు రెచ్చిపోయారు. వింత ఆందోళనలకు దిగారు. పెళ్ళాం కోసం ఒకరు విద్యుత్ హైటెన్షన్ టవర్ ఎక్కితే మరొకరు పెళ్ళాన్ని కాపురానికి పంపించాలని పోలీస్ స్టేషన్ ముందు బీరు బాటిల్ తో గాయం చేసుకున్నాడు. ఇంకొకరు రోడ్డుపై ఎర్రటి ఎండలో అర్ధనగ్నంగా బైఠాయించాడు.కరీంనగర్‌లో పెళ్ళాం ఎడబాటును తట్టుకోలేక ముగ్గురు మూడు రకాల నిరసనలతో పోలీసులకు చుక్కలు చూపారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో భార్య భాదితుల ఆందోళనలు నవ్వుల పాలవుతున్నాయి.కరీంనగర్‌లో వారం రోజుల్లో ముగ్గురు మద్యం మత్తులో వినూత్న నిరసనలకు దిగి అందరిని ఆశ్చర్యానికి గురి చేశారు. ఈనెల 11న పారిశ్రామిక ప్రాంతమైన రామగుండం ఎన్టీపీసీ లో కూలీ పని చేసే బీహార్ కు చెందిన అజయ్ హల్ చల్ చేశాడు. భార్య ప్రీతితో గొడవ పడడంతో స్థానికంగా ఉండే బంధువుల వద్దకు ఆమె వెళ్ళిపోయింది.భార్య ఎడబాటును తట్టుకోలేని అజయ్ మద్యం సేవించి మత్తులో మేడిపల్లి సెంటర్ లోని విద్యుత్ హై టెన్షన్ టవర్ ఎక్కాడు. విద్యుత్ వైర్ల వరకు వెళ్ళి భార్య కావాలని డిమాండ్ చేశాడు. ప్రమాదక పరిస్థితిలో కరెంట్ హై టెన్షన్ వైర్ల వద్దకు వెళ్ళి కాపురానికి దూరమైన భార్యను రప్పించాలని, లేకుంటే కరెంట్ వైర్లు ముట్టుకుంటానని బెదిరించాడు.

హై టెన్షన్ టవర్ పై అజయ్ హల్చల్ తో పోలీసులు స్థానికులు హైరానాకు గురయ్యారు. భార్య వచ్చే వరకు దిగనని స్పష్టం చేయడంతో పోలీసులు వెంటనే కూలీలు ఉండే ప్రాంతానికి చేరుకుని భార్య ప్రీతిని పట్టుకొచ్చారు.భార్యను చూసిన అజయ్ ముసి ముసి నవ్వులు నవ్వుతూ టవర్ పై కిందకు దిగాడు. తాగొచ్చి కొట్టడంతోనే భర్తను వదిలేసి పోయానని భార్య ప్రీతి తెలుపడంతో ఇద్దరిని పోలీసులు తమ వాహనంలో స్టేషన్ కు తరలించి కౌన్సిలింగ్ ఇచ్చారు.జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద యువకుడు శివరాం హడావిడి చేశాడు. పెళ్ళాం కావాలని మద్యం మత్తులో గోల చేశాడు. బీర్ సీసాతో తలపై కొట్టుకుని గాయం చేసుకున్నాడు. రామడుగు మండలానికి చెందిన శివరాం మూడేళ్ల క్రితం జగిత్యాల పట్టణానికి చెందిన మంజుల ను వివాహం చేసుకున్నాడు.ఓ కేసులో జైలు శిక్ష అనుభవించిన శివరాంతో కాపురం చేయలేనని మంజుల పుట్టింటింటికి వెళ్ళిపోయింది. దీంతో మానసిక ఆందోళనలో ఉన్న శివరాం జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడానికి వెళ్ళగా పోలీసులు పట్టించుకోవడం లేదని ఆవేదనతో బీరు బాటిల్ తో హల్ చల్ చేశాడు.భార్యను కాపురానికి పంపించాలని బీర్ బాటిల్ తో తల పై కొట్టుకుని ఆందోళనకు దిగాడు. పోలీసులు మత్తు వదిలేలా కౌన్సిలింగ్ ఇచ్చి వదిలేశారు.

హుజురాబాద్ లో ఎండలో రోడ్డుపై అర్ధనగ్నంగా....

గోదావరిఖని, జగిత్యాల ఘటనలు మరిచిపోకముందే హుజురాబాద్ లో మరో యువకుడు రాజు పెళ్ళాం కోసం వినూత్న ఆందోళనలకు దిగాడు. పోలీస్ స్టేషన్ ముందు ఎర్రటి ఎండలో రోడ్డుపై అర్ధనగ్నంగా బైఠాయించాడు. పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలానికి చెందిన రాజు భార్య తల్లిగారి ఊరు హుజురాబాద్ కాగా, అత్తమామలు కొట్టి తిట్టి భార్యను తనతో పంపకుండా ఇబ్బంది పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశాడు. భార్య ను తనతో పంపాలని లేకుంటే చస్తానని సెల్ ఫోన్ తో తల కొట్టుకుంటు హెచ్చరించాడు. దీంతో స్థానికులు పోలీసులు అతన్ని సముదాయించి స్టేషన్ కు తరలించి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించారు.ముగ్గురిది ఒకే డిమాండ్ పెళ్ళాం కావాలి...భార్యను కాపురానికి పంపించాలని. కానీ ముగ్గురు మద్యం మత్తులోనే అలా ప్రవర్తించారు. తాగిన మైకంలో పెళ్ళాంతో గొడవపడడంతోనే వేగలేక వాళ్ళు అవ్వగారింటికి వెళ్ళి వారి తిక్క కుదిర్చారు. మద్యం మత్తే వారిని అలా ప్రవర్తించేలా చేస్తుందని భావిస్తున్నారు. మానసిక వైద్యుల వద్దకు తీసుకెళ్లడం లేదా మద్యం సేవించడం బంద్ చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

# భారీగా విస్తరిస్తున్న మహానగరం



హైదరాబాద్ : హైదరాబాద్ మహానగర విస్తరణపై రేవంత్ సర్కార్ స్పెషల్ ఫోకస్ పెట్టిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఉన్న హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ సిటీలతో పాటుగా.. కొత్తగా ఫోర్త్ సిటీ (ఫ్యూచర్ సిటీ)ని నిర్మిస్తున్నారు. దాదాపు 30 వేల ఎకరాల్లో అత్యాధునిక సౌకర్యాలతో, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఫ్యూచర్ సిటీని నిర్మించేందుకు రేవంత్ సర్కార్ రెడీ అయింది. ఇందులో భాగంగా.. హెచ్ఎండీఏ తరహాలో ఫ్యూచర్సిటీ అభివృద్ధి కోసం ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీని ఏర్పాటు చేసింది. దీనికి ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. ప్రస్తుత హైదరాబాద్ ఔటర్ రింగు రోడ్డు, రీజినల్ రింగు రోడ్డు మధ్య మె?త్తం 56 గ్రామాలతో ఈ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయనున్నారు.అయితే ఈ అథారిటీ పరిధిలోకి వచ్చే ప్రాంతాలను పక్కా మాస్టర్ ప్లాన్ ప్రకారం అద్భుతంగా డెవలప్ చేయనున్నారు. ప్రస్తుతం ఈఅఅం పరిధిలోకి 56 గ్రామాలను తీసుకున్నారు. గతంలో ఇందులోని కొన్ని గ్రామాలు హెచ్ఎండీఏ పరిధిలో ఉండగా.. తాజాగా ఎఫ్‌సీడీఏ పరిధిలో కలిపారు. ఔటర్ రింగ్రోడ్ అవతల, శ్రీశైలం నేషనల్ హైవే, నాగార్జున సాగర్ స్టేట్ హైవేల పరిధిలోని పలు గ్రామాలను సైతం దీని పరిధిలోకి తీసుకొచ్చారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ పరిధిలోని శంషాబాద్, దాని పరిసర ప్రాంతాలు సైతం ఎఫ్‌సీడీఏ పరిధిలో చేర్చారు.ఫ్యూచర్ సిటీ నిర్మాణంలో భాగంగా.. మీర్‌ఖాన్ పేట గ్రామంలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ అండ్ ఎడ్యుకేషన్ హబ్ నిర్మిస్తున్నారు. దీంతో పాటుగా.. అథారిటీ పరిధిలోని పలు హబ్‌ను కలిపి 12 జోన్లుగా విస్తరించే ఛాన్స్ ఉందని అధికారులు వెల్లడించారు. ఈ ప్రాంతంలోనే తెలంగాణ ఇండస్ట్రియల్‌న్ఫ్రాస్ట్రక్చర్ ఆధ్వర్యంలో ఇండస్ట్రియల్ క్లస్టర్లు, ఎకనామిక్ జోన్లు అభివృద్ధి చేయనున్నారు. అథారిటీ పరిధిలోనే కాంప్రహెన్సివల్ మాస్టర్ప్లాన్తో పాటు అన్ని ప్రాంతాలకు మల్టీ మోడల్ కనెక్టివిటీ, మోడరన్ అర్బన్ ఎమినిటీస్ సైతం కల్పించనున్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతంలో కొత్తగా రేడియల్ రోడ్లు, మెట్రోరైల్ కనెక్టివిటీని కూడా అవకాశం కల్పించనున్నారు. ఫ్యూచర్ సిటీ మెట్రోపై ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయి.

1.ఫ్యూచర్ సిటీ అథారిటీ పరిధిలోకి వచ్చే ప్రాంతాలను ప్లాన్ ప్రకారం డెవలప్చేయనున్నారు. దీంతో ఏయే ప్రాంతాలు ఇందులో కలుస్తాయన్న అంశంపై అంతా ఆసక్తి నెలకొన్నది.

2.ఎఫ్సీడీఏ పరిధిలోకి ఇప్పటికే హెచ్ఎండీఏలోని 56 రెవెన్యూ గ్రామాలను కలపగా.. ఔటర్ రింగ్ రోడ్ అవతల, శ్రీశైలం జాతీయ రహదారి, నాగార్జున సాగర్ స్టేట్ హైవేల పరిధిలోని పలు ప్రాంతాలను కూడా తీసుకువచ్చారు.

3.రాజీవ్గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ పరిధిలోని శంషాబాద్, దాని పరిసర ప్రాంతాలు కూడా ఫ్యూచర్ సిటీలో వచ్చి చేరాయి. ఈ ప్రాంతంలోనే తెలంగాణ ఇండస్ట్రియల్‌న్ఫ్రాస్ట్రక్చర్ ఆధ్వర్యంలో ఎకనామిక్ జోన్, ఇండస్ట్రియల్ క్లస్టర్లను అభివృద్ధి చేయనున్నారు.

4.ఈ అథారిటీ పరిధిలో కాంప్రహెన్సివల్ మాస్టర్ ప్లాన్ తో పాటు.. మల్టీమోడల్ కనెక్టివిటీ, మోడరన్ అర్బన్ ఎమినిటీస్ కల్పించనున్నారు. భవిష్యత్లో ఈ ప్రాంతంలో రేడియల్రోడ్లు, మెట్రోరైల్ కనెక్టివిటీని కూడా కల్పించనున్నారు.

5.ఫ్యూచర్ సిటీ అథారిటీ పరిధిలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ అండ్ ఎడ్యుకేషన్ హబ్లతో కలిపి.. 12 జోన్లుగా విస్తరించే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

6.ఈ నగరాన్ని ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. దీనిని ఐటీ, పారిశ్రామిక, వాణిజ్య కేంద్రంగా తీర్చిదిద్దాలని యోచిస్తోంది. హైదరాబాద్ నగరం విస్తరణ కూడా ఎక్కువగా అటువైపే ఉంటుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది.

7.శంషాబాద్ విమానాశ్రయం నుండి ఫ్యూచర్ సిటీకి మెట్రో రైలు మార్గాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. ఫ్యూచర్ సిటీలో గ్రీన్ ఫీల్డ్ రహదారి నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నారు.హెచ్ఎండీఏ, టీజీఐఐసీలతో కలిసి మెట్రోరైలు విస్తరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నారు.

8.ఈ నగరం అభివృద్ధి చెందడంతో హైదరాబాద్‌లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. నగరంలో మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయి. ఈ ప్రాజెక్టు పూర్తయితే తెలంగాణ రూపురేఖలు మారిపోనున్నాయి.

# సిబ్బంది సమస్యల పరిష్కారంకే "పోలీస్ దర్బార్"

**విధుల్లో నిర్లక్ష్యం వద్దు...అందరం సమన్వయంతో కలిసి పని చేద్దాం**

**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

రామగుండం : రామగుండం కమిషనరేట్ ఏఆర్ సిబ్బంది, అధికారులకు రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో "దర్బార్" కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం కు సీపీ హాజరై ఏఆర్ పోలీస్ అధికారులు, సిబ్బంది తో మాట్లాడి సమస్యలను, వినతిలను ఒక్కొక్కరిని అడిగి తెలుసుకొని సమస్యలను వెంటనె పరిష్కరించే విధముగా చూస్తాం అన్నారు. ఏలాంటి సమస్య ఉన్న దర్బార్ లో చెప్పడం ఇబ్బందిగా ఉంటే ఆఫీస్ కి వచ్చి నేరుగా కలిసి చెప్పవచ్చు అన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..... మనమందరం ఒక కుటుంబం. అందరం సమన్వయంతో క్రమ శిక్షణ, ప్రణాళికబద్దంగా డ్యూటీ లను నిర్వర్తించాలని రామగుండం కమిషనరేట్ కి, తెలంగాణ పోలిస్ మంచిపేరు తీసుకురావాలన్నారు. సిబ్బంది క్రమశిక్షణతో, మంచిప్రవర్తన తో విధులు నిర్వర్తించినప్పుడు అదికారులు తమ వెంట ఉంటామన్నారు. సిబ్బందికి చేయవలసిన విధులు, చేయకూడని పనుల గురించి పలు సూచనలు, ఆదేశాలు చేయడం జరిగింది. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు అలవాటు పడి, విధులలో నిర్లక్ష్యం వహించినట్లైతే, పోలీస్ శాఖ ప్రతిష్ట కి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన శాఖ పరమైన చర్య తీసుకొవడం జరుగుతుందన్నారు. పోలీస్ శాఖ మరియు యూనిఫామ్ మీద గౌరవం ఉంటే చట్ట వ్యతిరేకమైన పనుల మీద ఆలోచన రాదు అన్నారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ ఉండాలి క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోండి. మానసిక శారీర ఒత్తిడి నుండి దూరం కావచ్చు అన్నారు. వ్యక్తిగత కారణాలతో ఎదురయ్యే మానసిక ఒత్తిళ్లు చాలా ప్రమాదకరమని కొన్ని సందర్భాల్లో ఈ ఒత్తిళ్ల కారణంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కోనాల్సి వస్తుంది. కొన్ని సందర్భాల్లో ఒత్తిళ్లు తట్టుకోలేక క్షణికావేశంలో లో తప్పుడు నిర్ణయాలు తీసుకునే ముందు మీ కుటుంబ గురించి ఆలోచించాలని సూచించారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి మెడికల్ క్యాంపు నిర్వహించి సిబ్బంది అధికారులు మరియు వారి కుటుంబ సభ్యులకు హెల్త్ చెకప్ చేయించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐ లు దామోదర్, ఆర్ ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

వేద న్యూస్



## హమాలీ కార్మికులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలి

నర్సంపేట: వ్యవసాయ మార్కెట్లో పని చేసే హమాలి కార్మికులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని అఖి భారత కార్మిక సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఏఐఎఫ్టీయూ (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోడం మల్లేశం మాట్లాడుతూ, నర్సంపేట వ్యవసాయ మార్కెట్లో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు, గత కొన్ని సంవత్సరముల క్రితం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వము, గుర్తింపు కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు.అప్పటి నుండి నేటి వరకు అదే హమాలీ కార్మికులకు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి రెన్యువల్ చేయటం జరుగుచున్నదని,నూతనంగ సభ్యత్వం, గుర్తింపు కార్డులు ఇవ్వలేదన్నారు. వివిధ ముఠాలలో పనిచేస్తున్న హమాలీ కార్మికులు కొందరు 60 సంవత్సరములకు పైబడి వయస్సు మళ్ళీ నందున వారు హమాలీ పనులు చేయలేక హమాలీ పనిని మానుకోవటం, కొంతమంది కార్మికులు అనారోగ్యములతో మరణించటం, కొందరు హమాలీ పనుల నుండి వెళ్లిపోయి వేరే పనులు చేసుకోవడం జరుగుచున్నారు. వెళ్లిపోయిన కార్మికుల స్థానములలో ముఠామేస్త్రిలు కొత్త సభ్యులను చేర్చుకొని మార్కెట్లో జరుగుతున్న ఎగుమతులు దిగుమతుల పనులను వెళ్లదీయటం జరుగుచున్నదన్నారు.కార్డులు లేకుండ పని చేస్తున్న కార్మికులకు ప్రభుత్వం నుండి రావలసిన బట్టలు, తదితర రాయితీలు పొంద లేకపోతున్నారని అన్నాడు. ఏదైనా ప్రమాదములు జరిగిన ఎలాంటి సహకారములు వ్యవసాయ మార్కెట్ నుండి అందడం లేదన్నాడు.వెంటనే మార్కెట్ చైర్మన్,మార్కెట్ కమిటీ కార్యదర్శి స్పందించి నర్సంపేట వ్యవసాయ మార్కెట్లో పనిచేయుచున్న హమాలీ కార్మికులకు,కూలీ కార్మికులకు సభ్యత్వము ఇచ్చి గుర్తింపు కార్డు అందజేయాలని డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో సంఘం పట్టణ అధ్యక్షులు మంద మల్లయ్య, ప్రధాన కార్యదర్శి మెరుగు జనార్ధన్, కోశాధికారి బొల్లెన రమేష్, సంఘం నాయకులు ఇప్ప బాబు, ఎద్దు రాములు, రమేషు, రవీందర్, కుమారస్వామి, రాజు, వెంకన్న, సతీష్, వీరన్న, రాజాలు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర బడ్జెట్లో విద్యా బీసీ సంక్షేమానికి

## అరకొర నిధులు కేటాయింపు

కరీంనగర్ : రాష్ట్ర ప్రభుత్వం 2025-2026 ఆర్థిక సంవత్సరానికి విద్యా బీసీ సంక్షేమానికి అరకొరనిధులు కేటాయించడం బాధాకరమని బీసీసంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎన్నం ప్రకాష్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు ఆవేదన వ్యక్తం చేశారు. వారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం అసెంబ్లీ లో ప్రకటించిన బడ్జెట్ పై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే విద్యా రంగానికి అధిక నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తామని హామి ఇచ్చి ఇప్పుడేమో బడ్జెట్లో 7.5 శాతం నిధులు మాత్రమే కేటాయించారని తెలిపారు. కనీసం విద్యా రంగానికి 10 ,15 శాతం నిధులు కేటాయిస్తే బాగుండునని తెలిపారు. అలాగే రాష్ట్ర జనాభాలో అధిక సంఖ్యలో ఉండే బీసీ సంక్షేమానికి కూడా అరకొర నిధులే కేటాయించడం శోచనీయమని అన్నారు. ఈ బడ్జెట్లో బీసీ సంక్షేమానికి కేవలం 3.7 శాతం మాత్రమే కేటాంచడం బీసీల సవతి తల్లి ప్రేమ చూపడమే అని అన్నారు. జనాభాలో అధిక శాతం ఉన్న బీసీలకు కనీసం 50 శాతం ఐదులు కేటాయించాలని బీసీల చాలా సందర్భాల్లో డిమాండ్ చేస్తున్నారు కానీ ప్రభుత్వం మాత్రం పెడచెవిన పెడుతుందని అన్నారు. ఈ బడ్జెట్ వల్ల గత మూడు సంవత్సరాల విద్యార్థుల ఫీజ్ బకాయిలకే సరిపోదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా బీసీ సంక్షేమానికి తక్కువ నిధులు కేటాయించడాన్ని బీసీ సంక్షేమ అనుబంధ సంఘాల తరుపున ఖండిస్తున్నామని వచ్చే బడ్జెట్లో కూడా ఇలాగే జరిగితే బీసీల ఆగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## దమ్మున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### బీసీ,ఎస్సి, రిజర్వేషన్ కేటాయింపు పై హుజురాబాద్ లో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

హుజురాబాద్ : బీసీ రిజర్వేషన్ పై కాంగ్రెస్ ప్రభుత్వం గొప్ప నిర్ణయం తీసుకొని బీసీలకు 42% రిజర్వేషన్ కేటాయించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనే సాధ్యమైందని, దమ్మున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయింపులో భాగంగా బుధవారం హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. మొదటగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , మంత్రి పొన్నం ప్రభాకర్, హుజూరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వోడితల ప్రణవ్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి టపాసులు కాల్చి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఏనాడు బీసీలను, ఎస్సీ రిజర్వేషన్లను,పట్టించుకోలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన వెంటనే బిసి రిజర్వేషన్ కేటాయించిందని అన్నారు. ఒక బీసీలకే కాకుండా ఎస్సీలకు కూడా రిజర్వేషన్ కేటాయించడం హర్షనీయమన్నారు. రాష్ట్రంలోని అన్ని కులాలకు ప్రజా ప్రభుత్వం సమన్యాయం చేసిందన్నారు. ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు. ఇప్పటికే ప్రభుత్వం ఏర్పడి సంవత్సరంలోగానే 50వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఏవైతే హామీలు ఇచ్చారో ఒక్కొక్కటిగా అన్ని నెరవేరుస్తూన్నారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలన్ని తూచా తప్పకుండా అమలు చేస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్ తో రాష్ట్రంలోని బీసీలంతా సంతోషంగా ఉన్నారని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల రెండు నెలల పెండింగ్ జీతాలు ఇవ్వండి

### - జీతాలు ఇవ్వకుంటే పనులు బంద్ చేసి సమ్మెలోకి పోతాం
### - టాయిలెట్స్ కడిగేందుకు స్కావెంజర్స్ ని నియమించాలి

కరీంనగర్ : ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికుల రెండు నెలలు పెండింగ్ జీతాలు ఇవ్వాలని, లేదంటే కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులు పనులు బంద్ పెట్టి సమ్మెలోకి వెళ్తామని, కార్మికులతో బాత్రూం ఉ టాయిలెట్స్ పనులు చేపించవద్దని దీనికోసం స్కావెంజెర్ను నియమించాలని తదితర డిమాండ్స్ తో ఈ రోజు ప్రభుత్వ ఆస్పటల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (టీయుసిసి ) ఆధ్వర్యంలో ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ వీర రెడ్డి సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా టి యు సి సి జాతీయ కమిటీ సభ్యులు, ప్రభుత్వ ఆస్పటల్ వర్కర్స్ ఉ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు బండారి శేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న సానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్స్ ప్లంబర్ కార్మికులు దాదాపు 250 మంది కార్మికులు పనిచేస్తున్నారని, కార్మికులకు జీతాళ్లు ఇవ్వకుండా కాంట్రాక్టర్, వైద్య అధికారులు ఇబ్బందులకు గురించేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి గత రెండు నెలలుగా జీతాలు రావడం లేదని. కార్మికులకు ప్రతి నెల 5వ తేదీ లోపు పెండింగ్లో ఉన్న జీతాలు ఇవ్వాలని అనేక సార్లు విన్నవించిన పెడచెవిన పెట్టడం సిగ్గుచేటని విమర్శించారు. కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి 542 బెండ్లకు బిల్ సాంక్షన్ చేస్తూ జీవో 29/03/2025 నెం. 694 ఇవ్వడం జరిగింది. జిఓ నెం 694 ఇచ్చి మళ్ళీ 330 బెండ్లకే బిల్ ఇవ్వడం వలన కార్మికులకు జీతాలు పెండింగ్ లో ఉంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఏద్దావా చేశారు. ఈ సమస్యపై హైదరాబాద్ లోని డియంఇ కరీంనగర్ జిల్లా కలెక్టర్ సూపరింటెండెంట్ ఏజిల్ సంస్థ యజమాన్యానికి దరఖాస్తులు కూడా పెట్టినాము. అయిన కూడా ఇప్పటి వరకు సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. తప్పని పరిస్థితులలో సమ్మె నోటీస్ ఇవ్వవలసి వచ్చిందని ఏప్రిల్ 4 నుండి కార్మికులు పనులు బంద్ పెట్టి సమ్మెలోకి పోతారని తెలిపారు. సమ్మె నోటీసు ఇచ్చిన వారిలో ప్రభుత్వాసుపత్రి వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు పి.అరుణ్, కార్యదర్శి పి.కళావతి కార్మికులు రాజు, మహేష్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కొక్కరిని దాటుకుంటూ వచ్చేశారే...

హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయాల్లో తనకు తిరుగు లేకుండా చేసుకుంటున్నట్లే కనిపిస్తుంది. కనుచూపు మేరలో మరో నేత ఆయనకు పోటీకి వచ్చే అవకాశం కనిపించడం లేదు. ఉన్న నలుగురైదుగురు సీనియర్ నేతలు సయితం రేవంత్ రెడ్డి ధాటికి తట్టుకోలేకపోతున్నట్లే కనిపిస్తుంది. పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలో చూసు కుంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో కొంత ఇబ్బందికరమైన పరిస్థితులు నెలకొ న్నాయి. అక్కడ ముఖ్యమంత్రి సిద్ధరామ య్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకు మార్ మధ్య పోటీ తీవ్రంగానే ఉంది. సిద్ధరామయ్యను తప్పించి డీకేను ముఖ్య మంత్రిని చేస్తారన్న ప్రచారం అక్కడ జరు గుతుంది. కానీ తెలంగాణలో అలాంటి ప్రచారానికి కూడా తావులేకుండా గ్రౌండ్ వర్క్ ను ముందుగానే రేవంత్ చేసుకున్నట్లు కనిపిస్తుంది.రేవంత్ రెడ్డికి సరిసమా నంగా పోటీ పడే నేత ఎవరూ కనిపించ కుండా చేసుకున్నారు. సీనియర్ నేతలు మల్లు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి వంటి వారు ఉన్నా వారికి అధినాయకత్వం వద్ద ముఖ్యమంత్రి పదవిని చేపట్టేంత స్థాయిలేదన్న రీతిలో ఇప్పటికే కలరింగ్ వచ్చేసింది. ఉత్తమ్ కుమార్ రెడ్డి రెండుసార్లు పీసీసీ చీఫ్ గా పనిచేసినా పార్టీని అధికారంలోకి తేలేకపోయారు. అది ఆయనకు మైనస్. ఉత్తమ్ కుమార్ రెడ్డికి అధినాయకత్వం వద్ద మంచి మార్కులున్నప్పటికీ నాయ కత్వంపై అనేక అనుమానాలున్నాయి. ఆయన సమర్థతపై సందేహాల వల్లనే ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి రేసులో లేరన్నది నిజమని చెప్పు కోవాలి. ఇటీవల తాను ముఖ్యమంత్రి పదవి రేసులో లేనని స్వయంగా చెప్పి అందరినీ ఆశ్చర్యపర్చారు.. ఇక మల్లు భట్టి విక్రమార్క కు మంచి మార్కులు ఉన్నప్పటికీ అందరినీ, కలుపుకుని పోయే నేత అయినప్పటికీ, పార్టీని విజ యం వైపు నడిపించే శక్తి సామర్థ్యాలు లేవన్నది పార్టీ వర్గాలే అంగీకరిస్తున్న విషయం. ఆయన వ్యక్తిత్వం మంచిదే. అవినీతి ముద్ర లేదు. వివాదరహి తుడు. అయితే ప్రజలను ఆకట్టుకునేం త ప్రసంగాలు చేయలేకపోవడం ఆయ న బలహీనత. ఆయనకున్నంత లో మధిర నియోజకవర్గం నేతగానే ఎక్కువ గా చెలామణి అవుతారు. అంతే తప్ప రాష్ట్ర స్థాయి నేత కాలేరన్నది కాంగ్రెస్ పార్టీ నేతలే అంగీకరిస్తున్న విషయం. అందుకే ఉప ముఖ్యమంత్రిగా ఉన్న మల్లు భట్టి విక్రమార్క పేరు కూడా రేవంత్ రెడ్డికి సరిసమాన స్థాయిలో

### రేవంత్ స్టైలే వేరు

లేకపోవడం రేవంత్ కు కలిసి వచ్చినట్లు గానే కనిపిస్తుంది. ఇక కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా తొలి నుంచి పార్టీని నమ్ముకున్న నేత. దశాబ్దాల నుంచి పార్టీలోనే కొనసాగుతుండటం ఆయన కున్న ప్రత్యేకత. ఎన్ని కష్టాలు ఎదురైనా ఆయన పార్టీ జెండాను వదిలిపెట్టలేదు. అయితే కోమటిరెడ్డి దూకుడు మనస్త త్వంతో పాటు ఆయన పదిమందిని ఆకట్టుకునే పరిస్థితి లేదన్నది వాస్తవం. కోమటిరెడ్డి వెంకటరెడ్డి సయితం స్వయంగా ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పదేళ్ల పాటు కొనసాగుతారని చెప్పి సెల్ఫ్ గోల్ వేసుకున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. అందుకే ప్రచారం జరుగుతున్నట్లు రేవంత్ రెడ్డి పదవికి



ముప్పు ఇప్పట్లో వచ్చే అవకాశం లేదు. క్రౌడ్ పుల్లర్ గా కూడా ఆయనకు పేరుండటం, ఆర్థికంగా, సామాజికంగా బలమైన నేత కావడం అదనపు బలం అని చెప్పక తప్పదు.

## ముందుకు సాగని చనాక, సదర్మాట్ పనులు

అదిలాబాద్ : ఆదిలాబాద్ జిల్లాకు సరిహద్దులో ఉన్న పెన్ గంగా నదిపై బ్యారేజీని నిర్మించాలనే ఆలోచనతో గత ప్రభుత్వ హయాంలో 2016వ సంవత్సరంలో రూ.386 కోట్ల అంచనా వ్యయంతో కొరాట- చనాక బ్యారేజి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు పదేండ్లుగా పనులు నెమ్మదిగా కొనసాగుతూనే ఉన్నాయి. ఈ బ్యారేజీ నిర్మాణ పనులు పూర్తి అయితే అదిలాబాద్ ఇంకా బోథ్ నియోజక వర్గాల్లో సుమారు 50వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని రైతులు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారు. కానీ వారి ఆశలు అడిఆశలుగానే మిగిలిపోతున్నాయి. పదేండ్లు గడుస్తున్న పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. అధికారులు మాత్రం బ్యారేజీకు సంబంధించిన నిధులు ప్రభుత్వం నుంచి మంజూరు కాగానే పనులను తిరిగి చేపడతాం అని స్పష్టం చేస్తున్నారు. చనాక బ్యారేజీ నిర్మాణ పనులు పూర్తి అయినప్పటికీ ఇంక సాగు నీటి కాలువల నిర్మాణం పనులు పెండింగ్ లోనే ఉ న్నాయి. హత్తి ఘాట్ పంప్ హౌస్ పనులను పూర్తి చేసి వెట్ రన్ నిర్వహించినా కూడా ఇప్పటి దాకా ఆయకట్టుకు చుక్క నీరుపారడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బ్యారేజీ నిర్మాణంపై దృష్టి పెడుతుందని భావించినప్పటికీ సంవత్సరం గడిచి పోయిందే తప్ప బ్యారేజీ కాలువల నిర్మాణపు పనులు ఎక్కడి కక్కడే నిలిచి పోతున్నాయి. ఈ పనులు పూర్తి కావాలంటే మరో రెండేండ్ల సమయం పట్టే విధంగా కనిపిస్తుంది. అది కూడా పూర్తి స్థాయిలో నిధులు మంజూరు అయితేనే. నిధులు లేవన్న కారణం తోనే పనులను చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదనే మాట వినిపిస్తోంది.గడిచిన పదేండ్ల నుంచి పనులు నత్త నడకగా నడుస్తున్నాయే తప్ప వేగంగా ముందుకు సాగడం లేదు. ఇష్టారీతిన బ్యారేజి నిర్మాణ పనుల అంచనాల వ్యయం పెంచేయడం కారణంగా నిధులు విడుదల కాక పోవడంతో పనుల్లో తీవ్ర జాప్యం ఏర్పడుతుంది. నిర్మించిన పనుల వద్ద పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి పోయి కనిపిస్తున్నాయి. మరో వైపు అధికారుల పర్యవేక్షణ కూడా లేకపోవడంతో పనుల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే బ్యారేజీ నిర్మాణపు పనులు పెండింగ్ లోనే ఉండే అవకాశాలు లేక పోలేదు. కావున ఇప్పటికైనా ప్రభుత్వం బ్యారేజీ నిర్మాణం పనుల వైపు దృష్టి సారించి మిగిలిపోయిన పనులను త్వరిత గతిన పూర్తి చేసి ఆయకట్టుకు సాగు నీరు అందించాలని రైతులు కోరుతున్నారు.

**సదర్మాట్ బ్యారేజీ పనులు అంతే సంగతులు**

1892లో శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్ కంటే ముందు బ్రిటిష్ కాలంలో గోదావరి నదిపైన ఏర్పడిన సదర్మాట్.. ఆధునీకరణ పేరుతో చేపట్టినటువంటి పనులు సైతం కొనసాగుతున్నాయి.

నిర్మల్గ జిల్లా మామడ మండలం పొనకల్త గ్రామ సమీపంలోని గోదారి నదిపైన సదర్మాట్ స్టోరేజీ పెంపుదల పనులు 10ఏ ళ్లుగా పనులు నడుస్తూనే వున్నాయి. ప్రతియేటా రెండు పంటలకు నిరంతరాయంగా సాగు నీరు అందించే టువంటి సదర్మాట్ వర్షాకాలం పంటలకే పరిమితం అయ్యింది. ఇప్పటికైనా అధికారులు, నాయకులు స్పందించి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దొంతి మాధవ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

నర్సంపేట : ఎస్ సి వర్గీకరణ పై ఆమోదం తెలిపిన తెలంగాణ శాసనసభ, నేడు బి సి లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు శాశనసభలో బిల్లు పెట్టి ఆమోదించడంపై సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్సంపేట శాశాసనసభ్యులు దొంతి మాదవ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నెక్కొండ అంబేద్కర్ సెంటర్లో పాలాబీషేకం చేశారు. ఈ సందర్భంగా మండల,పట్టణ అధ్యక్షులు బక్కి అశోక్, పెండ్యాల హరిప్రసాద్ మాట్లాడుతూ,గత దశాబ్దాల కాలంగా బీసీలను పట్టించుకోని ప్రభుత్వాలు ఏ ఐ సి సి అగ్రనేత రాహుల్ గాంధీ అక్టోబర్ భారత్ జూడో యాత్రలో భాగంగా బీసీ కులగణన చేసి వెనుకబడిన వర్గాల వారికి 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని సూచించారని,మన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి రావాగానే బీసీ కులగన నిర్వహించి ఈ రోజు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం కూడా పార్లమెంట్ లో ఆమోదం తెలిపే విధంగా తెలంగాణ బీజేపీ ఎంపీలందరూ పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్,నెక్కొండ మండల ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి భాను ప్రకాష్,మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు మాదాటి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముద్దరబోయిన శ్రీకాంత్,కొత్తపెల్లి రత్నం, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు మాదటి శ్రీనివాస్,మైనార్టీ నాయకులు మహ్మద్ అన్వర్, మహ్మద్ షబ్బీర్, వనం యాకంతం,దూదిమెట్ల కొమురయ్య, కిసాన్ సేల్ మండల అధ్యక్షులు,గై లక్ష్మణ్, రామారావు రాము,గణేష్,ఉసిల్లపాటి రాజు, బోడ ప్రవీణ్ కుమార్,సురేష్,మహ్మద్ అఫ్జల్,కొమ్ము దయాకర్,కొమ్ము కార్తిక్, బొల్ల శివకుమార్,ఎం డి మధర్,ఇడెంపాక అన్వేష్,ఉప్పల లక్ష్మన్,శ్రీనివాస్, ఉడుగుల అశోక్,మచ్చ వీరన్న, మోటం కిట్టు, కొత్తకొండ గణేష్, నేతుల సారంగం, మహ్మద్ పాషా, సంపత్,రమేష్,కకర్ల దర్గయ్య గౌడ్, తల్లపెల్లి చెన్న కేశవులు గౌడ్, దుడిమెట్ల రాజు, వంగల బాబు,రావుల రాజు గౌడ్,శరత్, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ఉచ్చులో బీజేపీ ఇరుక్కుంటుందా..?

హైదరాబాద్ : బీసీ రిజర్వేషన్ బిల్లు శాసన సభలోను, శాసన మండలిలో ఆమోదం పొందింది. ఇక బీసీ రిజర్వేషన్లు పెరగనున్నాయి. ఇప్పటి దాకా విద్య ఉ ద్యోగ, రాజకీయ అవకాశాల్లో బీసీలకు 29 శాతం రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి. దాన్ని పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీని కోసం రాష్ట్రవ్యా ప్తంగా కుల గణన నిర్వహించింది. ఈ గణనలో 56.36 శాతం బీసీలు రాష్ట్రంలో ఉన్నట్లు తేలింది. ఈ మేరకు బీసీలకు 42 శాతానికి రిజర్వేషన్ల పెంచుతూ రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఆ మేరకు సంబంధింత బిల్లులకు చట్ట సభలు ఆమోద ముద్ర వేశాయి. అంటే ఇక నుంచి విద్యా సంస్థల్లో, ప్రభుత్వ నియామకాల్లో, అదే రీతిలో పంచాయతీ, మున్సిపాలిటీ, కార్పోరేషన్ వంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల ఫలాలు బీసీలకు దక్కనున్నాయి. ఇంతటితో పని పూర్తి అయినట్లు కాలేదు. కేవలం రాష్ట్ర ప్రభుత్వంలోని చట్ట సభలు బిల్లుకు ఆమోద తెలిపి కేంద్రానికి పంపనుంది. దేశంలో రిజర్వేషన్ల పెంచాలన్నా, తగ్గించాలన్నా, ఆయా కులాల జాబితాను మార్చాలన్నా రాష్ట్రాలకు అధికారం లేదు. ఈ అంశం కేంద్ర జాబితాలోది. కేంద్రమే నిర్ణయం తీసుకోవాలి. ఇక చట్ట సభల ఆమోదం పొందిన ఈ రిజర్వేషన్ల పెంపు బిల్లును రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపనుంది. ఆ బిల్లును పార్లమెంట్ మూడింట రెండు వంతుల మెజార్టీతో ఆమోదించాలి. ఎందుకంటే సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పుల ప్రకారం ఎస్సీ,ఎస్టీ, బీసీలకు ఇచ్చే రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదు. అలా మించితే రాజ్యాంగ సవరణ చేసి షెడ్యూల్ -9లో చేర్చాలి. ఈ రిజర్వేషన్లు బీసీలకు రిజర్వే షన్ పెంచి ఇస్తే ప్రస్తుతం ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 10 శాతం కలుపుకుంటే మొత్తం 67 శాతానికి చేరుకుంటుంది. ఇది సుప్రీం కోర్టు తీర్పులకు వ్యతిరేకం. అలా సవరణ చేయాలంటే అందుకు సరైన కారణాలు వెల్లడించారు. అందుకు తగిన గణాంక సమాచారం అందుబాటులో ఉంటే అప్పుడు తగిన కారణాలతో రిజర్వేషన్లు 50 శాతం కంటే ఎక్కువగా పెంచుకోవచ్చని సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఉన్నాయి. ఈ కారణలతోనే రేవంత్ సర్కార్ బీసీ కమిషన్ ఏర్పాటు చేసి



లీగల్‌గా ఎదుర్కునే రీతిలో పటిష్టంగానే బీసీ గణన చేపట్టింది. సమగ్ర కుటుంబ సర్వే తర్వాతనే బీసీ లెక్కలను తెల్చి చెప్పింది. ఆ తర్వాత చట్టసభల్లో ఈ బిల్లులకు ఆమోద ముద్ర పడింది. ఇక ఇప్పుడు బీసీ రిజర్వేషన్ల పెంపు బంతి కేంద్రం కోర్టులో పడేసింది. పార్లమెం ట్‌లో మూడింట రెండు వంతుల మద్దతు ఇస్తే రాజ్యాంగ సవరణ వీలవుతుంది. అప్పుడే రాష్ట్రంలో పెంచిన బీసీ రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయి.కాంగ్రెస్ అధికారంలోకి రాక ముందే బీసీ గణన చేపడతామని చెప్పింది. బీసీ రిజర్వేషన్లు పెంచాల్సిన అవసరం ఉందని ఆ పార్టీ ముఖ్యనేత రాహూల్ గాంధీ చెప్పారు. తెలంగాణ ఎన్నికల్లో ఇదే ప్రస్తావించా రు. అందుకు అనుగుణంగా రేవంత్ సర్కార్ ఇప్పుడు బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపింది. అయితే దేశవ్యాప్త కులగణన విషయంలో మోదీ సర్కార్ సానుకూలంగా స్పందిస్తుం దా అన్నది వేచి చూడాలి. ఎందుకంటే పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బీసీలంతా ఐక్యంగా ఉండాలని, బీసీ లెక్కలు అవసరం లేదన్న రీతిలో మోదీ నర్మగర్భంగా తన అభిప్రాయాన్ని వెళ్లడించారు. ఇప్పుడు తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు పెంపు బిల్లుకు ఆమోద ముద్ర వేస్తే అది కాంగ్రెస్ పార్టీకి దేశవ్యాప్తంగా ఓ అస్త్రంగా మారనుంది. తెలంగాణలో కాంగ్రెస్ ను గెలిపించినందుకు మేం బీసీలకు మేలు చేసేలా రిజర్వేషన్లు పెంచామని, పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టింది చేసి చూపించామని చెప్పుకునే పరిస్థితి ఉ ంటుంది. అలా బీసీ ఓటు బ్యాంకు కాంగ్రె స్‌కు దగ్గరయ్యే అవకాశం లేకపోలేదు. ఇలా కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉండేలా మోదీ సర్కార్ తెలంగాణ బీసీ రిజర్వేన్ల పెంపు బిల్లుకు సానుకూలంగా స్పందిస్తుందా లేదా చూడాలి.తెలంగాణ బీసీ రిజర్వేషన్ల పెంపునకు అనుకూలంగా ఎన్డీఏ ప్రభుత్వం ఆమోద ముద్ర వేస్తే తేనె తుట్ట కదిపినట్లే. ఇదే రీతిలో అన్ని రాష్ట్రాల నుంచి రిజర్వేషన్ల పెంచాలన్న డిమాండ్లు వస్తాయి. బీజేపీ పాలిత రాష్ట్రాల నుంచి ఈ సమస్య ఎదురుకావచ్చు. ఒక వేళ ఈ రిజర్వేషన్ల బిల్లుపై ఎలాంటి చర్చ లేకుండా పక్కన పెడితే బీసీ వ్యతిరేక పార్టీగా బీజేపికి తెలంగాణలోను, దేశవ్యాప్తంగా ముద్రపడే అవకాశం ఉ ంటుంది. ఇలాంటి డిమాండ్లే ఏపీ నుంచి, ఇతర ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల నుంచి వచ్చే అవకాశం ఉంది. వారిని కాదని కేంద్రంలో బలహీనంగా ఉన్న బీజేపీ పార్టీ నిర్లయం తీసుకోలేని పరిస్థితి. ఒక వేళ తీసుకుంటే ఆ సక్సెస్ తన ఖాతాలో పడుతుందా లేక మొదటి నుంచి బీసీ రాగం వినిపించిన కాంగ్రెస్ ఖాతాలో పడుతుందా అన్న డైలమా కమలనాథుల్లో లేకపోలేదు. రానున్న రోజుల్లో ఈ బీసీ ఉచ్చు నుంచి బీజేపీ ఎలా తప్పుకుంటుందో వేచి చూడాలి. అయితే తెలంగాణలోని రాజకీయ పార్టీలను తీసుకుని ప్రధానికి కలవాలని ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే ఈ రిజర్వేషన్ల బిల్లు ఎందాక ముందుకు సాగి ఆచరణలోకి వస్తుందో మాత్రం వేచి చూడాలి.

# ఇక 15 నిమిషాలలో రిజిస్ట్రేషన్

నల్గొండ : రిజిస్ట్రేషన్ శాఖ సేవలను వేగవంతం చేసేందుకు చర్యలు చేపట్టింది. రాష్ట్రంలోని సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో ప్రజలకు వేగవంతమైన, అవినీతి రహిత సేవలు అందించేందుకు, డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ కు స్లాట్ బుకింగ్ తో పాటు బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఏప్రిల్ మొదటి వారంలో పైలట్ ప్రాజెక్టు కింద కొన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ నూతన విధానాన్ని అమలు చేస్తామన్నారు. నిషేధిత జాబితాలో ఉన్న స్థలాల్లో గజం రిజిస్ట్రేషన్ చేసినా కఠిన చర్యలు తప్పవని మంత్రి పొంగులేటి హెచ్చరించారు. భూముల క్రమబద్దీకరకు ఎల్ఆర్ఎస్ వేగవంతం చేయాలని నిర్ణయించామన్నారు.ప్రస్తుతం ఒక్క డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ చేసేందుకు దాదాపుగా 45 నిమిషాల నుంచి గంట సమయం పడుతోంది. ఆ సమయాన్ని తగ్గించేందుకు రిజిస్ట్రేషన్ శాఖ స్లాట్ విధానం అమల్లోకి తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విధానం అమలుల్లోకి వస్తే 15 నిముషాల్లోనే ఒక్కో రిజిస్ట్రేషన్ పూర్తవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఏప్రిల్ మొదటి వారంలో స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రయోగాత్మకంగా కొన్ని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ఈ విధానంతో డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం ప్రజలు గంటల తరబడి నిరీక్షించే అవకాశం ఉండదన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, చాట్‌బాట్ సేవల వినియోగించుకుని రిజిస్ట్రేషన్ శాఖను సాంకేతికంగా మార్చాలని మంత్రి పొంగులేటి సూచించారు. నిషేధిత జాబితాలోని ఆస్తులను ఎట్టి పరిస్థితుల్లో రిజిస్ట్రేషన్ చేయకుండా సబ్ రిజిస్ట్రార్‌లు తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. భూభారతి తరహాలో ప్రత్యేకంగా ఒక పోర్టల్‌ను ఏర్పాటు చేసి నిషేధిత ఆస్తుల వివరాలను పొందుపరచి, రెవెన్యూశాఖకు అనుసంధానం చేయాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలోని నిషేధిత జాబితాలోని గజం స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. నిషేధిత జాబితా ఆస్తులలో గజం స్థలం రిజిస్ట్రేషన్ చేసినా క్షణాల్లోనే తన ఆఫీసుతో పాటు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సమాచారం కనిపించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. భూముల క్రమబద్దీకరణపై రిజిస్ట్రార్‌లు ప్రతి రోజు సమీక్షించాలని ఏవైనా సమస్యలుంటే పై అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లో పెండింగ్‌లో పెట్టకూడదని పేర్కొన్నారు. ఎల్ఆర్ఎస్ కోసం ప్రజలు ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్నారని తెలిపారు. ప్రజల ఆవేదనను అర్థం చేసుకుని నిబంధనలకు తగిన విధంగా ముందుకెళ్లాలని సూచించారు.

## కోలాహలంగా రామ, లక్ష్మణుల జన్మదిన వేడుకలు

రాయచోటి: రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, కవల సోదరుడు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ల జన్మదిన వేడుకలు సందర్భంగా రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ల జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలలో టిడిపి నాయకులు రాహుల్ రెడ్డి, మరియు టిడిపి నాయకులు ప్రజా ప్రతినిధులు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరై మంత్రి జన్మదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి మండిపల్లి కుటుంబ సభ్యులు, టిడిపి నాయకులు, అధికారులు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి జన్మదినం సందర్భంగా లక్కిరెడ్డిపల్లె మండల నాయకులు మదన్మోహన్ ఆధ్వర్యంలో లక్కిరెడ్డిపల్లె మండలంలోని టిడిపి కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల టిడిపి నాయకులు మదన్మోహన్ మాట్లాడుతూమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, మరియు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ల జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ రక్తదాన శిబిరంలో మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై రక్తదానం చేయడం జరిగిందన్నారు.రక్తదానం చేసిన దాతలకు మండల టిడిపి నాయకులు, మదన్మోహన్ ప్రతి ఒక్కరిని పేరుపేరునా అభినందించారు.రాయచోటి పట్టణం తిరుపతి నాయుడు కాలనీలోని శ్రీ లక్ష్మీ వృద్దాశ్రమంలో ఘనంగా మంత్రి మండిపల్లె రామ్ ప్రసాద్ రెడ్డి, నాయకులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ల జన్మదిన వేడుకలను శ్రీ లక్ష్మీ వృద్దాశ్రమ వ్యవస్థాపకులు డా పాపిరెడ్డి మదన మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాకేక్ కట్ చేసి పంచిపెట్టారు. వృద్ధులకు బట్టలను మదన మోహన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వృద్దాశ్రమం కేర్ టేకర్ సుజన, మేనేజర్ రఘు తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా మొదటిరోజు పది పరీక్షలు

**వేద న్యూస్, మిర్యాలగూడ ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మొదలైన పదవ తరగతి పరీక్షలు, మిర్యాల గూడలో మొదటిరోజు ప్రశాంతంగా ముగిశాయి. ప్రతి పరీక్ష సెంటర్ వద్ద పోలీసులు 144 సెక్షన్‌ను అమలు చేశారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ పర్యవేక్షణలో మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆయన వెంట మిర్యాలగూడ తహశీల్దార్ హరిబాబు,డి.ఎస్.పి రాజశేఖర్ రాజు మరియు మండల విద్యాధికారి బాలునాయక్ ఉన్నారు.



## మహాసభలను విజయవంతం చేయండి

**వేద న్యూస్, శాయంపేట:**

కాకతీయ యూనివర్సిటీ 52వ మహాసభలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం యూనివర్సిటీలోని మానవియ శాస్త్ర భవనంలో విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 24న యూనివర్సిటీలోని గణిత శాస్త్ర విభాగం డిపార్ట్మెంట్లో నీ సెమినార్ హాల్లో యూనివర్సిటీ మహాసభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మహాసభలో భవిష్యత్తు కర్తవ్యాలను ఎజెండను తీసుకొని యూనివర్సిటీలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించేందుకు ముందుకు వెళ్తామన్నారు. ఈ మహాసభకు మేధావులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ సహాయ కార్యదర్శి బిరెడ్డి జశ్వంత్, అనిల్, నరేష్, కన్నారావు అఖిల్,వేణు, పృథ్వి, శరత్, రాకేష్, సాయికుమార్, రాజ్ కుమార్, అభిషేక్, సందీప్, సాయి తదితరులు పాల్గొన్నారు.



## ఫ్యాన్లు అందజేత

**వేద న్యూస్, వరంగల్ టౌన్ :**

వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ వసతి గృహ విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుతం ప్రబలుతున్న తీవ్ర వేసవిని దృష్ట్యా, కళాశాలలో చదివిన 1990వ బ్యాచ్ మెకానికల్ బ్రాంచ్ పూర్వ విద్యార్థి, ప్రముఖ వ్యాపారవేత్త శ కల్లూరి శ్రీనివాస్ ఔదార్యంగా ముందుకు వచ్చారు. 20 ఫ్యాన్లను విరాళంగా అందజేశారు. ఆయన ఈ ఫ్యాన్లను హాస్టల్ మేనేజర్ శివ కుమార్‌ని అందించారు. ఈ సందర్భంగా కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అడ్ హక్ కమిటీ కన్వీనర్ ఈవి. శ్రీనివాస్ రావు, కల్లూరి శ్రీనివాస్ ని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల సంక్షేమం కోసం ఇలాంటి ఔదార్య కార్యక్రమాలకు ప్రోత్సాహం ఇవ్వాలని, కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులంతా కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ విరాళం వలన వసతి గృహంలో ఉండే విద్యార్థులకు ఉపశమనంగా ఉండేలా చేస్తుందని, భవిష్యత్తులో మరింత మంది పూర్వ విద్యార్థులు కళాశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.



## జాతీయ సదస్సులో సిటీ కాలేజీ విద్యార్థులు

**వేద న్యూస్, హైదరాబాద్ :**

గవర్నమెంట్ సిటీ కాలేజీ భౌతిక శాస్త్ర విభాగం నుండి డా.కె.పర్వతాలు నేతృత్వంలో ఎనిమిది మంది పిజి విద్యార్థుల బృందం జాతీయ సదస్సులో పత్ర సమర్పణ చేసింది. వరంగల్ ఎన్ఐటి డైమండ్ జూబిలీ సందర్భంగా మార్చి 21-22 తేదీలలో జరిగిన ఆసెంట్ 2025 జాతీయ సదస్సులో, దేశంలోని ప్రముఖ జాతీయ సంస్థల నుండి విచ్చేసిన ప్రఖ్యాత శాస్త్రవేత్తల సమక్షంలో గ్రీన్ టెక్నాలజీ ఆధారంగా నానో కాంపోజిట్స్‌పై అద్భుతమైన పరిశోధనను ప్రదర్శించి జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంది. ఈ పరిశోధన సుస్థిర జీవనం, నీటి శుద్ధత, యాంటీ-బాక్టీరియల్, యాంటీ-కాన్సర్ లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించారు. ఈ సందర్భంగా విద్యార్థి బృందాన్ని, వారి పర్యవేక్షకుడిని అభినందిస్తూ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొ.పి. బాలభాస్కర్,

విద్యార్థి దశలోనే పరిశోధన పట్ల ఆసక్తి కలిగించినట్లైతే భవిష్యత్తులో మానవాళికి ఉపయోగపడే శాస్త్ర విజ్ఞానాన్ని పెంపొందించే శాస్త్రవేత్తలవుతారని అన్నారు. భౌతిక శాస్త్ర విభాగం ఇన్‌చార్జ్ డా.ఎస్.ఈ. నైన వినోదిని, డా. వాసుదేవ రెడ్డి, రతన్ కుమార్ తదితర అధ్యాపకులు విద్యార్థుల కృషికి, అంకితభావానికి, వారిని ప్రోత్సహించిన డా.పర్వతాలుకు అభినందనలు తెలిపారు. ఈ గుర్తింపు విద్యార్థులకు మరిన్ని పరిశోధనలు చేయడానికి ప్రేరణనిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# సమస్యలకు కేరాఫ్ కేఎంసీ!

మొదటి పేజీ తరువాయి

తరుణంలో అనారోగ్యంతో ఆస్పత్రికి వచ్చే తమకు మెట్ల మార్గంలోపై అంతస్తులకు నడక నరకప్రాయంగా ఉంటోందని వాపోతూ తెలిపారు.

### పేషెంట్స్ కేరింగ్ ఉత్తమాటేనా?

ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే పేషెంట్స్‌ను వారి అనారోగ్యం బారి నుంచి రక్షించి.. కేర్ చేసి తిరిగా ఆరోగ్యవంతులుగా పంపించాలి. కానీ, కేఎంసీ సర్కారీ ఆస్పత్రిలో మాత్రం అందుకు భిన్నమైన పరిస్థితులు ఉన్నాయి. ఈ దవాఖానకు వస్తే తాము లేనిపోని కొత్త రోగాలు బారిన సైతం పడే అవకాశాలు మెండుగా ఉన్నాయని కొందరు రోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆస్పత్రిలో వైద్యులకు ట్రీట్‌మెంట్ అందించే ఇంపార్టెంట్ ప్లేస్ అయిన ఐసీయూ, ఆస్పత్రి మొత్తంలో ఏసీలు పని చేయడం లేదు. అనారోగ్యంతో తల్లడిల్లుతున్న వారికి ట్రీట్‌మెంట్ అందించడం అలా పక్కనబెడితే.. వేసవికాలం కావడంతో ఉడకపోత, వేడిమికి తట్టుకోలేక ఊపిరి అందక అతలాకుతలమవుతున్న దీనస్థితి నెలకొంది. రోగులకు వారి కుటుంబ సభ్యులు, అటెండెంట్స్ విసురు కర్ర, అట్ట సాయంతో ఊపుతూ గాలిని అందిస్తున్న వైనం కేఎంసీలో దర్శనమిస్తుండటం గమనార్హం. తాము సొంతంగా ఫ్యాన్లు తెచ్చుకొని ఆస్పత్రిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని రోగుల బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక ఆస్పత్రిలో ఫైర్ సేఫ్టీ డివైజెస్ ఎక్స్‌పైర్(కాలం చెల్లినవి..!) అయినవి ఉన్నాయని, అనుకోకుండా ఏదైనా అగ్ని ప్రమాదం జరిగితే వాటి(సేఫ్‌గార్డ్) ద్వారా మంటలు ఆర్పే అవకాశం ఉంటుందా? అని పేషెంట్స్ అటెండెంట్స్ అడుగుతున్నారు. ఆస్పత్రి భద్రతకే ప్రమాదం వాటిల్లే పరిస్థితులు ఏర్పడుతాయని ప్రశ్నిస్తున్నారు. ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే హాస్పిటల్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీపైన నీలినీడలు కమ్ముకుంటాయని హెచ్చరిస్తున్నారు.



ఆస్పత్రిలో దర్శనమిస్తున్న కాలం చెల్లిన ఫైర్ సేఫ్టీ డివైజెస్..!



అలంకారప్రాయంగా మరుగుదొడ్డి.. కళావిహీనంగా మారిన దృశ్యం

### పేరుకే టాయ్‌లెట్స్.. ఓపెన్ చేసేదెప్పుడు?

కేఎంసీ ఆస్పత్రిలోని టాయ్‌లెట్స్ అలంకారప్రాయంగా మారాయని రోగులు విమర్శిస్తున్నారు. వినియోగంలో లేకపోవడంతో మరుగుదొడ్లు బూజు పట్టి కళావిహీనంగా తయారయ్యాయని వెల్లడిస్తున్నారు. ఆస్పత్రికి వచ్చిన వారు టాయ్‌లెట్స్ లేక ఇబ్బందులు పడుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో పెద్ద ఆస్పత్రిగా ఉన్న కేఎంసీలో ఇన్ని సమస్యలు ఉండటం సిగ్గుచేటని నగర ప్రజలు మండపడుతున్నారు. ఆస్పత్రిలోని సమస్యల పట్ల సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించాలని, వెంటనే పరిష్కరించాలని రోగులు, వారి బంధువులు రిక్వెస్ట్ చేస్తున్నారు. కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమైతే ఇక ప్రభుత్వ ఆస్పత్రి ఉన్నా..లేనట్టేనని, సర్కారీ హాస్పిటల్స్ పట్ల నమ్మకం కలిగించేలా పై స్థాయి ఆఫీసర్ల చర్యలు ఉండాలని పేషెంట్స్ కోరుతున్నారు.



అలంకారప్రాయంగా మారిన లిఫ్టులు



లిఫ్టు లేక అవస్థలు పడుతూపై అంతస్తు నుంచి మెట్లమార్గంలో నడుస్తున్న ఆస్పత్రి సిబ్బంది

# ‘హుడ్కిలి’ తొలి జేఎల్ ‘సుధాకర్’

మొదటి పేజీ తరువాయి

తొలి జేఎల్ (జూనియర్ లెక్చరర్-గెజిటెడ్ ఆఫీసర్)గా సర్కారీ కొలువు సంపాదించి ఊరి పేరు నిలబెట్టాడు. అయితే, ఈ కొలువు రావడాని కంటే ముందరే సదరు యువకుడు సర్కారీ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తుండటం విశేషం. జేఎల్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న క్రమంలో తనకు జన్మనిచ్చిన మాతృమూర్తి అనారోగ్యంతో ఆస్పత్రిలో ఉండగా, బాగోగులు చూసుకున్నారు. పరిస్థితి విషమించి ఆమె కాలం చేయగా, తల్లి ఇచ్చిన స్ఫూర్తితో ముందుకెళ్లారు. మొక్కవోని దీక్షతో పరీక్షలకు సన్నద్ధమయ్యాడు. ఇటీవల ప్రభుత్వ జేఎల్ కొలువు సంపాదించి ఉన్న ఊరు, కన్నతల్లి పేరు నిలబెట్టారు. మట్టిలో మాణిక్యం మాత్రమే కాకుండా ఆరె జాతి రత్నం అని మాటల్లో కాకుండా చేతల్లో చేసి చూపించే ప్రయత్నం చేశాడు ఆ యువకెరటం. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా నాలుగు సర్కారీ కొలువులు ఒక దాని తర్వాత మరొకటి సంపాదించాడు. ఇదీ సంక్షిప్తంగా గవర్నమెంట్ జూనియర్ లెక్చరర్ కిర్మరే సుధాకర్ స్టోరీ..

### మట్టిలో మాణిక్యం..

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టీ మండల పరిధిలోని హుడ్కిలి గ్రామానికి చెందిన కిర్మరే విమలబాయి-సాయినాథ్ దంపతులకు 1990 నవంబర్ 5న జన్మించిన సుధాకర్.. పువ్వు పుట్టగానే పరమళిస్తుందనే రీతిలో.. తొలి నుంచి చదువులో రాణిస్తున్నారు. డిగ్రీ అనంతరం ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధమవడం ప్రారంభించిన సుధాకర్.. సుమారు ఆరేండ్లు ప్రైవేటు టీచర్‌గా ఓ వైపు బోధిస్తూ.. మరో వైపు పోటీ పరీక్షలకు ప్రిపేరయ్యారు. ఓయూలో హిందీలో పీహెచ్‌డీ సైతం చేస్తున్నారు. ఈ క్రమంలోనే 2024 ఆగస్టులో టీజీటీ(ట్రైనీ గ్రాడ్యుయేట్ టీచర్), పీజీటీ(పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్) రెండు కొలువులు సాధించారు. టీజీటీలో 7వ, పీజీటీలో 2వ రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించారు. తొలుత టీజీటీ సాధించారు. నెక్స్ట్ పీజీటీ సాధించి ఆసిఫాబాద్ జిల్లాకేంద్రంలో పీటీజీ గురుకులంలో పీజీటీ ఉపాధ్యాయ కొలువులో జాయిన్ అయి.. 2 నెలల పాటు విధులు నిర్వర్తించారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన డీఎస్సీ నియామకాల్లో ఎస్ఏ హిందీలో జిల్లాస్థాయి 2వ ర్యాంకు సాధించి జిల్లాకేంద్రంలోని జడ్పీ బాలుర పాఠశాలలో టీచర్‌గా జాబ్ పొందారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న క్రమంలోనే తాజాగా జూనియర్ లెక్చరర్ ఎగ్జామ్‌లో రాష్ట్ర స్థాయి 61వ ర్యాంకు సాధించి రెబ్బెన ప్రభుత్వ జూనియర్ కాలేజీలో జేఎల్‌గా విధుల్లో చేరారు.



### యూనివర్సిటీ ప్రొఫెసర్ కావడం నా లక్ష్యం: కిర్మరే సుధాకర్

నేను ప్రభుత్వ జేఎల్ కొలువు సంపాదించడంలో కుటుంబ సభ్యుల సహకారం మరువలేనిది. తల్లిదండ్రులు విమలబాయి-సాయినాథ్, తమ్ముళ్లు దివాకర్, దీపక్, నా జీవిత భాగస్వామి రోజా నాకు అన్ని విధాలుగా అండగా నిలిచారు. ఓ వైపు బోధన కొనసాగిస్తూ.. మరో వైపు జేఎల్ ఉద్యోగం సంపాదించేందుకు ప్రిపేర్ అయ్యాను. విద్యతో సమాజంలో మార్పు అనివార్యంగా వస్తుందని నేను భావిస్తున్నాను. సొసైటీ ప్రగతి పథంలో సాగాలంటే విద్యనే ఆయుధమని నేను నమ్ముతాను. అక్షరాస్యతతో ఆటోమేటిక్‌గా అభివృద్ధి వైపు పయనం సాగుతుంది. నా అంతిమ లక్ష్యం యూనివర్సిటీలో ప్రొఫెసర్ కావడమే.



## నిధులు దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తప్పవు

- ఆమనగల్లు రికార్డులు సీజ్ చేసిన ఎంపీఓ జయలలిత

**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి :**

వేములపల్లి మండల కేంద్రంలోని అమనగల్లు గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం చేస్తే ఎంతటి వారికైనా కఠిన చర్యలు తప్పవని ఎంపీఓ జయలలిత అన్నారు. వేములపల్లి మండలంలోని అమనగల్లు గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం అయ్యాయని అమనగల్లు గ్రామ ప్రజలు ఇటీవల మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కు 2024 నవంబర్ 06 తేదీన ఫిర్యాదు చేశారు. డిఎల్పిఓ ఆదేశాల మేరకు వేములపల్లి మండల పంచాయతీ అధికారి జయలలిత శుక్రవారం ఆమనగల్లు గ్రామపంచాయతీ రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీల్లో జరిగిన అభివృద్ధి పనులు, నిధుల దుర్వినియోగం నివేదికను జిల్లా అధికారులకు అందజేస్తామన్నారు. వారి ఆదేశానుసారం తదుపరి చర్య రికార్డులను డిఎల్పిఓకు సమర్పిస్తామన్నారు. ఆమనగల్లు పంచాయతీ కార్యదర్శి నాగిరెడ్డి పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధికి సహకరించండి

- సబ్ కలెక్టర్ నారాయణ అమిత్

**వేద న్యూస్, మిర్యాలగూడ ప్రతినిధి:**



మిర్యాలగూడ పట్టణంలో రోజురోజుకీ ఆస్తి పన్ను మొండి బకాయి దారులు ఎక్కువైపోతున్నారని,ఆస్తిపన్ను బకాయిలు చెల్లిస్తేనే పట్టణ అభివృద్ధి ముందుకు సాగుతుందని సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ఆవేదన వ్యక్తం చేశారు. మిర్యాలగూడ లో సబ్ కలెక్టర్ కార్యాలయం నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఆస్తి పన్ను చెల్లింపు చివరి తేదీ గడువు సమీపిస్తుందని అన్నారు. ఈ నెల 31తో ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున అనుకున్న లక్ష్యాన్ని చేరాలని అందుకు ప్రతి ఒక్క పౌరుడు సహకరించాలన్నారు. గత సంవత్సరం 9 కోట్ల రూపాయలనీ పన్ను వసూలు చేయడం జరిగిందని,ఈ సంవత్సరం రూ.10 కోట్ల కంటే పన్ను వసూలు తక్కువ చేసినట్లయితే 15 వ ఆర్థిక సంఘం నిధులు బ్లాక్ అయిపోతాయని,తద్వారా పట్టణంలో నూతన వాటర్ ట్యాంకులు గాని,పలు అభివృద్ధి కార్యక్రమాలు కానీ చేయడానికి మున్సిపాలిటీ వద్ద నిధులు సమకూరవని అందువల్ల పట్టణ అభివృద్ధి అనేది మరింత వెనుకబడి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. ఇప్పటివరకు మిర్యాలగూడ పట్టణ పరిధిలో టాప్ 100 మంది ఆస్తి పన్ను కట్టే బకాయి దారులకు పలుమార్లు నోటీసులు ఇవ్వడం జరిగిందని,కొంతమంది షాపులను,పెట్రోల్ బంక్ లను,షాపింగ్ మాల్ లను,నివాస గృహాలను, సంబంధిత ఆస్తులను సీజ్ చేయడం జరిగిందని,మరి కొంతమందికి అధికారులతో నోటీసులు పంపి వారికి అవగాహన కలిగించడం జరిగిందని.

ఎవరైతే ఆస్తిపన్ను చెల్లించరో వారికి సానిటరీ వర్కర్స్ ద్వారా నీటి సదుపాయాన్ని మరియు ఎలక్ట్రికల్ సిబ్బంది సహాయంతో విద్యుత్ సహాయాన్ని నిలిపివేయడం జరుగుతుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. పత్రికాముఖంగా టాప్ 100లో ఉన్న బకాయిదారుల పేర్లను వెల్లడించడం జరిగింది.ఈనెల చివరి వరకు 10 కోట్ల ఆస్తి పనులను వసూలు చేయనట్లయితే 15 ఆర్థిక సంఘం నుంచి ఐదు నుంచి పది కోట్ల వరకు నిధులను మిర్యాలగూడ మున్సిపాలిటీ లాస్ అవుతుందని,బాధ్యతగల ప్రతి పౌరుడు ఇంటి పనులను చెల్లించాలని తమ పక్కవారితో కూడా ఇంటి పనులు చెల్లించే విధంగా ప్రోత్సహించాలని హితువు పలికారు.తదనంతరం పలు షాపులను మరియు పెట్రోల్ బంక్ లను, నివాస గృహాలను మున్సిపల్ కమిషనర్ మరియు మిర్యాలగూడ తహసిల్దార్ లతో పాటు మున్సిపల్ సిబ్బందిని, పోలీస్ సిబ్బందిని వెంట తీసుకెళ్లి సీజ్ చేయడం జరిగింది.

## ఇన్సూరెన్స్ కుటుంబానికి రక్ష


- టిజిబి రీజినల్ మేనేజర్ బాలనాగు

**వేద న్యూస్, కమలాపూర్ :**

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం కన్నూరు గ్రామానికి చెందిన నాగపురి మధు కుమార్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు. అయితే మధు కుమార్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ ఇన్సూరెన్స్ స్కీంలో వెయ్యి రూపాయలు ప్రీమియం చెల్లించి ప్రమాద బీమా చేయించుకున్నాడు. బ్యాంకు పాలసీ ప్రకారం ప్రమాద బీమా చేయించుకున్న వ్యక్తి ప్రమాదవశాత్తు మరణిస్తే ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేయడం జరుగుతుంది కాబట్టి ఆ ప్రకారమే తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ బాలనాగు మృతుడి భార్య కళ్యాణికి రూ.20 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ బాలనాగు మాట్లాడుతూ ఎస్బి జనరల్ ఇన్సూరెన్స్ ప్రతి ఒక్క వ్యక్తికి అవసరమని, ఇలాంటి ప్రమాద సమయాల్లో ఆ కుటుంబాలకు ఆర్థికంగా కొంత తోడ్పాటునిస్తుందని, భరోసా కల్పిస్తుందని కాబట్టి ప్రతి ఒక్కరూ జనరల్ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు.

ఈ ప్రమాద బీమా బీమా చేయించుకున్న వ్యక్తి ప్రమాదవశాత్తు మరణించినట్లయితే రూ.20 లక్షల ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేసి సదరు వ్యక్తి కుటుంబానికి అందజేస్తారు. ఈ ఇన్సూరెన్స్ స్కీమ్ లో సంవత్సరానికి ఒకసారి వెయ్యి రూపాయలు ప్రీమియం చెల్లించితే ఆ వ్యక్తికి ప్రమాద బీమా రూ.20 లక్షలు కవరేజ్ ఉంటుంది.

ఈ కార్యక్రమంలో రీజినల్ ఆఫీస్ అధికారులు ఎస్బిఎం సాయి కృష్ణ, ఎస్ఎంఓ సుబ్బారావు, బిఎం డేవిడ్, ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ అధికారులు సమీర్, కుమార్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073